వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 207
పేజీలు : 08 | వెల: రూ.5/-
శనివారం
మే 17, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net



2లో..

# పనుల్లో వేగం పెంచండి

- నగర మేయర్ గుండు సుధారాణి
- కమిషనర్ తో కలిసి కౌన్సిల్ హాల్, స్విమ్మింగ్ పూల్ పనుల పరిశీలన


2లో..

# పోటెత్తుతున్న భక్తులు

- సరస్వతీ పుష్కరాలకు పెరుగుతున్న రద్దీ
- మూడో రోజు భారీగా ట్రాఫిక్ జామ్
- సహాయక చర్యల్లో కలెక్టర్, ఎస్పీ
- వీకెండ్స్ కావడంతో వాహనాల్లో తరలి వస్తున్న వైనం
- ప్రత్యేక హెలికాప్టర్‌లో మంత్రి తుమ్మల
- పుష్కర స్నానాలతో పునీతులవుతున్న ప్రజలు

సరస్వతి పుష్కరాల నేపథ్యంలో మూడో రోజైన శనివారం కాళేశ్వరానికి భక్తులు పోటెత్తారు. వీకెండ్స్ కావడంతో శనివారం వేకువ జాము నుండే పెద్ద సంఖ్యలో వాహనాలు కాళేశ్వరం చేరుకుంటున్నాయి. రోడ్డు పొడుగునా వాహనాలు బారులే కనిపిస్తున్నాయి. దీంతో మహదేవపూర్, కాళేశ్వరం రహదారిలో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎక్కడికక్కడ వాహనాలు గంటలకొద్ది రోడ్డుపైనే నిలిచిపోవాల్సి వచ్చింది. ట్రాఫిక్ ను క్లియర్ చేసేందుకు పోలీసులు పడరాని పాట్లు పడుతున్నారు. వాహనాలను క్రమబద్ధీకరించేందుకు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ లు ఒకే బైకుపై తిరుగుతూ పోలీసులకు, అధికారులకు తగు సూచనలు చేశారు. పుష్కరాల్లో పుణ్య స్నానాలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉందని ముందే అధికారులు ముందే ఊహించినప్పటికీ అందుకు తగ్గట్టుగా చర్యలు చేపట్టకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోటికి పైగా భక్తులు హాజరవుతున్న మేడారం సమ్మక్క–సారలమ్మల జాతరను విజయవంతంగా నిర్వహిస్తున్న పోలీస్, అధికార యంత్రాంగం కాళేశ్వరంలో మాత్రం చేతులెత్తేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సరస్వతీ పుష్కరాల విజయవంతానికి అన్ని ప్రభుత్వ విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని భక్తులు సూచిస్తున్నారు.

– వరంగల్ వాయిస్, మహదేవపూర్



# రూ.87 కోట్లతో సమగ్రాభివృద్ధి

- తాగు నీటికోసం మరో రూ.20 కోట్లు
- సీఎంను కోరిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- సానుకూలంగా స్పందించినట్లు వెల్లడి

8లో..



# ప్రసన్నాంజనేయుడికి.. 250 కిలోల లడ్డు నైవేద్యం

హనుమకొండ పద్మాక్షి రోడులోని హనుమద్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఉదయం స్వామివారికి 250 కేజీల లడ్డును నైవేద్యంగా సమర్పించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గణపతి పూజ, నవగ్రహ మాన్య సూక్తా హవనము, అలంకరణ, అర్చనలు నిర్వహించి భారీ లడ్డును నైవేద్యంగా సమర్పించినట్లు దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యుల భాస్కర చార్యులు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు భజన నిర్వహించారు. అనంతరం షైన్ స్కూల్ అధినేత మునగాల కుమారస్వామి దంపతుల ఆధ్వర్యంలో ఐదు వందల భక్తులకు అన్న ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గందె కృష్ణ, కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్, కర్రు దశరథ్ కుమార్, గంగ్రతి సుధాకర్, శంకర్, సమ్మయ్య, హనుమాన్ స్వాములు పాల్గొన్నారు. –వరంగల్ వాయిస్, హనుమకొండ


